## సిలికానాంధ్ర విశేషాలు




అక్టోబర్ 7 న జరగబోయే ఆరవ ఆంధ్ర సాంస్కృతికోత్సవానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఈ సారి రికార్డుస్థాయిలో వందలాది మంది బాలబాలికలు వివిధ అంశాలలో వేదికమీద నటించి, నర్తించ బోతున్నారు. ప్రముఖ చిత్రకారులు, చలనచిత్ర దర్శకులు ఐన శ్రీ బాపు గారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయడం ఒక ప్రత్యేకత ఐతే ఆయన చిత్రించిన వర్ణ చిత్రం ముఖ చిత్రంగా వెలవడబోయే సుజనరంజని ప్రత్యేక సంచిక చిరకాలం దాచుకునేలా రూపొందుతోంది. సిలికానాంధ్రులందరినీ ఈ ప్రత్యేక కార్యక్రమానికి తరలి రావల్సిందిగా సిలికానాంధ్ర విజ్ఞప్తి చేస్తోంది. కార్యక్రమ వివరాలు క్రింద చూడండి.

## బాల గాంధర్వం

లలితమైన గీతాలాపనతో, ముచ్చటగొలిపే వేషధారణతో, పసిప్రాయపు చిలిపితనంతో బాలల బృందాలు హృద్యంగా సాక్షాత్కరింపజేసే గంధర్వ లోకం

## ఎందరో మహానుభావులు

తరతరాల తెలుగు వారసత్వ పరంపరలో ఆణిముత్యాలుగా వెలుగొందిన కవులు, కళాకారులు, పాలకుల గుణాలను, వైభవాన్ని కీర్తిస్తూ సుమారు వంద మంది పిల్లలు ఘనంగా, వర్ణమయశోభితంగా ప్రదర్శించే నృత్యనాటిక

## వీణా వేణు వాయులీన సమ్మేళనం

సప్త స్వరాలతో సుప్త చైతన్యాన్ని జాగృతంచేసే విలక్షణ సంగీత వాద్య సమ్మేళనం.. సిలికాన్ వేలీలోని సంగీత సామ్రాట్టులు సమర్పించే సురాగ సుమహారం..

## జానపద కళాజాత

ఆంధ్రదేశంలో మొగ్గతొడిగి, నేడు కనుమరుగవుతున్న పలురకాల జానపదకళారీతులకు జీవంపోసే ప్రయత్నం.. యాభై మందిపైగా కళాకారులు ఆవిష్కరించే వర్ణమయ కళాసాగరం....

## సరిగంచు చీర

భారతీయ స్త్రీలకు ముగ్ధత్వాన్ని, గంభీరతను ఇనుమడింపజేసే ఓ ఆరు గజాల కళాసృష్టికి సమర్పించే కవితాత్మక సుస్వరభరిత నీరాజనం

## భక్త ధృవ

హృదయానికి హత్తుకునే అభినయంతో తల్లిదండ్రులపై, దైవంపై ధృవునికి ఉన్న ప్రేమను, భక్తిని కూచిపూడి సాంప్రదాయంలో ప్రస్తుతపరచే నృత్యనాటిక

## బాబోయ్ సెల్ ఫోన్ - హాస్య నాటిక

గిలిగింతలుపెట్టే హాస్యంతో, ఆధునిక సాంకేతిక పరికరాలు 'వద్దు బాబోయ్' అనిపించేలా వాటిపై సంధించిన చెణుకులతో, ఆంధ్ర దేశంలో నాటికల పోటీలో ప్రథమంగా నిలిచిన నాటిక

## హాస్య ప్రహసనములు

తెలుగు సాహిత్యంలో వెలుగొందిన హాస్య పాత్రలు సజీవంగా మన మధ్యకు నడచివచ్చి వారి అనుభవాలను మనతో పంచుకునే అనుభూతి

